

# నవభూమి హైదరాబాద్

1 జూన్,2025 ఆదివారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# గోశాల ఏర్పాటుకు కమిటీ

- గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలి
- ఎంకేపల్లిలో నిర్మించనున్న గోశాలకు డిజైన్ల పరిశీలన
- కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 31:** గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ఆదేశించిన సీఎం గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్న సీఎం మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించిన సీఎం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని సూచించిన ముఖ్యమంత్రి కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన సీఎం అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం నిర్వహణ,సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించిన ముఖ్యమంత్రి గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించిన సీఎం మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ ను ఖరారు చేయనున్న ప్రభుత్వం. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# ఆసుపత్రుల నిర్లక్ష్యంతో మనుషుల ప్రాణాలు పోతున్నాయి

- అంకుర హాస్పిటల్‌లపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- గర్భిణి మృతి, నకిలీ డాక్టర్ వ్యవహారం, ఫైర్, బిల్డింగ్, వైద్య అనుమతులపై అనేక అనుమానాలు
- ప్రైవేట్ ఆసుపత్రులపై సంబంధిత శాఖలు నిఘా పెట్టాలి
- ఆసుపత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి

6

భూమి శ్రీనివాస్ రెడ్డి

**కూకట్‌పల్లి నవభూమి ప్రతినిధి :** నగరంలో పలు ప్రాంతాలలో ఉన్న అంకుర ఆసుపత్రులు ఇటీవల వరుస ఆరోపణలతో చిక్కుల్లో పడ్డాయి. వైద్యుల నిర్లక్ష్యం, నకిలీ డాక్టర్ల నియామకం, అనుమతుల లేమి వంటి అంశాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజా ఘటనలతో పలు జీవితాలకు నష్టం జరిగి రోడ్డున పడుతున్నాయి. దీనిపై బాధితులు, వారి కుటుంబ సభ్యులు బాధను వ్యక్తం చేస్తుండగా%ా% సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం మీన వేషాలు లెక్కిస్తుంది.

**గర్భిణి మృతితో భర్త కన్నీరు మున్నీరు...**

మే 24న కూకట్‌పల్లి అంకుర హాస్పిటల్‌లో పాలడుగుల సింధుజ (32) అనే గర్భిణి డెలివరీ కోసం చేరి చికిత్స సమయంలో హఠాత్తుగా మృతి చెందింది. ఆరోగ్యంగా ఆసుపత్రికి వెళ్లిన సింధుజ మృతదేహంగా బయటకు రావడంతో కుటుంబం షాక్‌కు గురైంది.

ఆమె ఆరోగ్యంగా ఉందని...వైద్యులు ఎప్పటికప్పుడు హెల్త్ అప్‌డేట్స్ ఇచ్చారు. డెలివరీకి ఆపరేషన్ థియేటర్లోకి వెళ్లి...మృత్యువుతో బయటికి వచ్చిందంటే ఎలా నమ్మాలి? అని భర్త తిరుపతి కన్నీళ్లు మున్నీళ్లు అయ్యారు. ఆసుపత్రి యాజమాన్యం నుంచి సరైన సమాధానం లేకపోవడంపై బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినప్పటికీ, బాధితుల బాధకు పరిష్కారం అందలేదు అన్నదే ప్రశ్న.

**నకిలీ డాక్టర్ అరెస్ట్... నిబంధనలు కనిపించలేవా?**

మదీనగూడ అంకుర ఆసుపత్రిలో పిల్లల వైద్యుడిగా పనిచేస్తున్న కలపాల భరత్ కుమార్ అనే వ్యక్తి నకిలీ డాక్టర్‌గా బయటపడ్డాడు. ఎంబీబీఎస్ చదవకపోయినా, ఇతరుడి పేరుతో రిజిస్ట్రేషన్ నెంబర్ ఉపయోగిస్తూ వైద్యం చేస్తున్నాడని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

తనకు ఎలాంటి అర్హతలు లేకుండానే, నకిలీ సర్టిఫికెట్లతో పీడియాట్రిక్ విభాగంలో సేవలందిస్తున్న అతనిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆసుపత్రి యాజమాన్యం మాత్రం అతని అర్హతలను వెరిఫై చేయకుండా విధుల్లోకి తీసుకోవడం వల్ల ఆసుపత్రి నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని వాదనలు వినిపిస్తున్నాయి

**హీట్ ప్యాడ్లతో కాలిన కాళ్లు...**

మే 22న మరో ఘటనలో, సిజేరియన్ డెలివరీ తర్వాత ఐసీయూలో ఉన్న ఓ గర్భిణి సంధ్యకు ఉంచిన హీట్ ప్యాడ్స్‌ను వైద్య సిబ్బంది మర్చిపోవడంతో ఆమె కాళ్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా చర్మం ఊలిపోవడంతో బాధితురాలు నొప్పితో కొట్టుమిట్టాడుతున్న ఘటనపై కూడా కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. ఆసుపత్రిలో సిబ్బంది తగిన శిక్షణ లేకుండా విధుల్లో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు.




# తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా టీజేఎఫ్

- ఉద్యమకారులకు రక్షణ కవచంగా టీజేఎఫ్ జర్నలిస్టులు
- తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకు వక్తల ప్రశంసలు
- టీజేఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణ అధ్యక్షతన 25 వసంతాల సంబురాలు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 31:** తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) దిక్సూచిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణ అన్నారు. నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ ఆడిటోరియంలో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం 25 వసంతాల సంబురాలు టీజేఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణ అధ్యక్షతన వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ 2001లో మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన సంవత్సరంలోనే మొట్టమొదటిగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించిందని తెలిపారు. ఆంధ్రా మీడియా పెత్తనం సాగుతున్న తరుణంలో జర్నలిస్టులు తటస్థంగా ఉండాలన్న ఒత్తిళ్ల సమయంలో తెలంగాణ ప్రజలతో కలిసి నడిచేందుకు టీజేఎఫ్ ఆలోచన పుట్టినట్టు చెప్పారు. ఆంధ్రా యాజమాన్యంలో పనిచేస్తూనే తెలంగాణ జర్నలిస్టులు ఒకే తాటిపై నిలబడడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సెగ ఢిల్లీకి తాకేలా టీజేఎఫ్ రెండు వేల మందిని తరలించడం, గన్‌పార్క్ నుంచి ఆర్టీసీ కల్యాణమండపం వరకు 5 వేల మందితో నిర్వహించిన ర్యాలీ టీజేఎఫ్ చరిత్రలో మైలురాళ్లని గుర్తుచేశారు. లక్షలాది మందితో నిర్వహించిన మిలియన్ మార్చ్, సాగరహారానికి మూలకారణం కూడా టీజేఎఫ్ కావడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని ఎత్తుకొని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఘనత టీజేఎఫ్‌కే దక్కిందని స్పష్టంచేశారు. భవిష్యత్తు ఉద్యమాలకు టీజేఎఫ్ అనుసరించిన పంథా స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ చరిత్రను చిరస్మరణీయంగా ఉంచేందుకు రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, ఏడాదిపాటు వేడుకలు నిర్వహించాలని సంకల్పించినట్టు తెలిపారు. ఈ సభలో అప్పటి తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం, అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, సంపాదకులు కె.శ్రీనివాస్, శైలేష్ రెడ్డి, పాశం యాదగిరి, వేణుగోపాల్, వేద కుమార్, అప్పటి ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు దేవి ప్రసాదరావు, విఠల్, విమలక్క, ఓయూ జేఏసీ నేతలు పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమ సంఘాలకు, ఉద్యమకారులకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రక్షణ కవచంగా నిలిచిందని కొనియాడారు. ఒక లక్ష్యం కోసం జర్నలిస్టులు పోరాటం చేయడం ప్రపంచ చరిత్రలో ఇదే మొదటిసారి అని, టీజేఎఫ్ పాత్ర ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ సంక్షేమం అభివృద్ధి కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరంను ముందుండి నడిపించాలని టీజేఎఫ్ కన్వీనర్ అల్లం నారాయణను వక్తలు కోరారు.

ఈ సభలో టీజేఎఫ్ నేతలు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, రమేష్ హజారి, రమణకుమార్, యోగానంద్, భాస్కర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లాల కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 31:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీరు తెన్నులు, ప్రజలకు మెరుగైన విద్య అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, అలాగే కమిషన్ సభ్యులు పి.ఎల్ విశ్వేశ్వర రావుతో చర్చించినట్లు జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. హైదరాబాద్లో ఉన్న విద్యా కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులను మంగళవారం కేఎస్ఆర్ గౌడ మర్యాద పూర్వకంగా కలిసి ఆయా అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బట్టు శ్రీనివాస్ ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, మే 31 (నవభూమి ప్రతినిధి):** జాపాల రామచంద్రయ్య కుటుంబానికి అండగా ఉంటామని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. యాచారం మండల పరిధిలోని మాల్ అనుబంధ కిషన్ పల్లి గ్రామంలో జాపాల రామ చంద్రయ్య మృతిచెందగా, కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆలంపల్లి వెంకటయ్య, చిన్నోళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## కిన్నెరసానిలో ఆదివాసి శిక్షణా కార్యక్రమం

**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న బునియాది కార్యకర్త సమ్మేళన్ కార్యక్రమాన్ని శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి, పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర నాయకులు ఎడవల్లి క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిపిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిపిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు ఎడవల్లి క్రిష్ణ పాల్గొన్నారు. మల్లు భట్టి విక్రమార్క ని మంత్రి పొంగులేటిని, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను సన్మానించిన ఎడవల్లి క్రిష్ణ. పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను శాలువా బొకేలతో ఎడవల్లి క్రిష్ణ తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

# ఘనంగా టీజేఎఫ్ రజతోత్సవ సంబురాలు

- శేరిలింగంపల్లి నుండి భారీగా తరలి వెళ్ళిన కలం వీరులు






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, మే 31:** హైదరాబాదులోని జలవిహార్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమాల్లో జర్నలిస్టులు పోరాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు

### చెరువుల్లో ఆక్రమణలు,అక్రమ నిర్మాణాలకు సహకరించిన

# రిటైర్డ్ ఇరిగేషన్ ఏఇ రామారావు వీరంగం

- చెరువులను కమ్మేసిన ఏఇ రామారావు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి: ఆకుల సతీష్ టీమ్
- జీడిమెట్లలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పర్యటన
- విలేకర్లపై దురుసుగా ప్రవర్తించి ఇరిగేషన్ డివిపై శాఖ పరంగా చర్యలు
- 100 ఫీట్లు రోడ్డును పరిశీలించిన కమిషనర్

**కుత్బుల్లాపూర్- మే 31:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ పరిధిలో 14 చెరువుల్లో ఆక్రమణలు అక్రమ నిర్మాణాలకు వంతు పాడిన రిటైర్ అయిన రామారావుని 9సంవత్సరాలు స్థానిక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కొనసాగించడం మా ఫిర్యాదు మేరకు తొలగించిన మళ్లీ ఈరోజు జిహెచ్ఎంసి కమిషనర్ పర్యటంలో ఆయన వీరంగం ఏంటి? రిటైర్ అయిన రామారావుపై నార్త్ ట్యాంక్ ఇరిగేషన్ అధికారులకి అంత మక్కువ ఎందుకు? చెరువుల కబ్జాదారులకు సహకరించిన అవినీతి రామారావుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఇరిగేషన్ డివి పై కూడా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలి. కుత్బుల్లాపూర్ జీడిమెట్లలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పర్యటన రామ్ రెడ్డి నగర్ నుండి సుచిత్ర జాతీయ రహదారికి ఫాక్ సాగర్ చెరువు పక్కనుండి వెళ్ళే 100 ఫీట్ల రోడ్డు ను పరిశీలిస్తున్న కమిషనర్.జీడిమెట్ల పైప్ లైన్ రోడ్ లో గల స్టీల్ బ్రిడ్జ్ పరిశీలిస్తున్న కమిషనర్10 సంవత్సరాల కిందట రిటైర్ అయిన ఇరిగేషన్ ఏఈ రామారావుకి ఏం సంబంధం సతీష్ టీమ్ నీలదీశారు.











# సీనియర్ కాంగ్రెస్ నేత నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పీసీసీకి వినతి

## సీనియర్ కాంగ్రెస్ నేత గడ్డం రవికుమార్



**ఉప్పల్- నవభూమి:** సీనియర్ కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తవిడ బోయిన గిరిబాబు,మాజీ యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,ఉప్పల్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్ లకు నామినేటెడ్ పదవులకు అర్హులని వారి గురించి వివరించారు.కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ పార్టీ అధిష్టానం చేపట్టే కార్యక్రమాల విజయవంతం కోసం,పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు విశేషంగా కృషి చేశారని మహేష్ కుమార్ గౌడ్ కు గడ్డం రవికుమార్ తెలియజేశారు.వారికి నామినేటెడ్ పదవులు అప్పగిస్తే వారు సరియైన న్యాయం చేస్తారని విజ్ఞప్తి చేశారు.

# శాస్త్రోక్తంగా నిర్వహించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ డివిజన్‌లోని చిత్తారమ్మ బస్తీ డబుల్ బెడ్‌రూమ్ సైట్‌లో నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి మరియు నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా, పంచమి శుభ ముహూర్తంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ నిర్మాణ దాతగా భక్తుల నుండి ఘన స్వాగతం పొందారు. కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో రాజేశ్వరరావును సత్కరించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, ధ్వజారోహణం, శాంతి హోమం వంటి కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులనుంచి సమాచారం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి కృపకు పాత్రులైనట్లు రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమేష్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కిరణ్ కుమార్, నాయకులు రాజేందర్ ప్రసాద్, వాణి నాయుడు, చంద్రప్రకాష్ రెడ్డి, నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, కన్నన్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు. భక్తులుగా వచ్చిన రూప మహిళా భక్తులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు



# నూతన కమిటీ ఎన్నిక

## ■ మధుయాష్కి గౌడ్‌కి స్వాగతం పలికిన గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 31 మే** ఈరోజు కర్మన్ఘాట్ ధ్యాన ఆంజనేయ స్వామి టెంపుల్ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ మధు ఎస్ కి గౌడ్ గారిని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అడ్వైజర్ కమిటీ మెంబర్గా ఎన్నికైన శుభ సందర్భంగా అన్నగారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మరియు నూతన ధర్మకర్తగా మా ఆప్తమిత్రుడు పూల నాగరాజు గారు నియమితులైన సందర్భంగా వారి కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ కార్తీక్ ముదిరాజ్ విశాల్ గౌని భాను ప్రకాష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు

# అభ్యాస జూనియర్ కాలేజ్ ప్రారంభం









**అల్వాల్ నవభూమి:** అల్వాల్‌లోని గోల్నాకలోని సిండికేట్ ఫార్మర్స్ సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో ఉన్న శ్రీ అభ్యాస జూనియర్ కళాశాల శనివారం ప్రారంభోత్సవంలో పాల్గొనే ఆనందం మాకు లభించింది. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ తోట గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించినట్లు మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్ర తెలిపారు. జూనియర్ కళాశాలలో అకాడమీగా కూడా పనిచేసే ఈ కళాశాలను ఈ కింది వారి సమక్షంలో ప్రారంభించారు: డైరెక్టర్లు స్వామి గౌడ్ మహేందర్ గౌడ్, ప్రిన్సిపాల్ వి శాల్, కరస్పాండెంట్ పూర్ణచందర్ లు పాల్గొన్నారు. కళాశాలలో సహా విస్తృత శ్రేణి ఇంటర్మీడియట్ కోర్సులను అందిస్తుందని జితేంద్రనాథ్ వివరించారు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రకాశవంతమైన మరియు విజయవంతమైన విద్యా ప్రయాణం కోసం కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులకు జితేంద్ర నాథ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**అల్వాల్ డిప్యూటీ కమిషనర్ నరసింహన్ రెడ్డి పద విరమణ**

అల్వాల్‌లోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన %ూవీజ% నరసింహ రెడ్డి పదవీ విరమణ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నాను. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్లు, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్ మరియు అన్ని విభాగాధిపతులు, ప్రెస్ ఏలక్ట్రానిక్ మీడియా స్నేహితులు




నరసింహ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు, వీరిలో అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్, శ్రీధర్ రెడ్డి, చౌదరి, నర్సింగ్ రావు, రాజ్ నర్సింహ రెడ్డి, సకుంతల నాయుడు, జ్యోతి, రామ, కృష్ణ గౌడ్, కేబుల్ షేకర్, ఎం.కే. నరేష్, సదానందం, లక్ష్మి, సత్యం బాల్ రాజ్ మరియు ఇతరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి

**పాల్వంచ టౌన్ మే 31 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ విద్యాశాఖ, పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని, ఒకవైపు చెపుతూనే మరొకవైపు విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన 1267/ఎస్ ఈ ఆర్- -1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని, ఆశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి పి టి ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని, వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి పి టి ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు జి. హరిలాల్ నాయక్, జి బి. రాజువిద్యాశాఖను డిమాండ్ చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు సురేష్ గుండెపోటుతో మృతి



**ఉప్పల్ -నవభూమి:** సీనియర్ జర్నలిస్టు మాదిరాజు సురేష్ (52) శనివారం ఉదయం నివాసంలో పూజ చేస్తూ కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు అతన్ని టి ఎక్స్ హాస్పిటల్ కి తరలించగా అతనికి గుండెపోటు రావడం వల్లే మరణించినట్లుగా హాస్పిటల్ వైద్యులు ధృవీకరించారు. ఉప్పల్ ప్రాంతంలో మూడు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా సురేష్ పనిచేసి ప్రజలకు విశేష సేవలందించి మన్ననలు పొందారు.పార్థివ దేహాన్ని కళ్యాణపురిలోని అతని నివాసానికి తరలించి సందర్శకుల నిమిత్తం వారి నివాసం వద్ద ఉంచారు.రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ నివాళులు అర్పించి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు సురేష్ అంతక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్,గౌర్రెగె కృష్ణ, రావుల బాలకృష్ణ గౌడ్, సతీష్, సుమన్ శర్మ, శ్రీనివాస్ శర్మ, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి వెంకట్రావు ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నిని ఫణిందర్,బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి,పరమేష్ సింగ్,దేవసాని బాలచందర్, గోనే శ్రీకాంత్,కొల్లు బాలరాజు, రామరాజు యాదవ్,బోరంపేట మురళీకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,పంగా మహేందర్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి,తెలుగుదేశం నాయకులు పబ్బితి శేఖర్ రెడ్డి సురేష్ పార్టీవ దేహానికి నివాళులర్పించారు.సురేష్‌ను ఆసుపత్రికి తరలించిన నుండి వారి స్వగ్రామం వైరా మండలం దాచాపురం గ్రామానికి పార్థివ దేహాన్ని సాగ నంపే వరకు దగ్గరుండి ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించి అవసరమైన ఏర్పాట్లు చేశారు

# సీఎం సహాయనిధి.పేద ప్రజలకు వరం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ - మే 31:(నవభూమి ప్రతినిధి)** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 - చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ ప్రాంతానికి చెందిన వీర వీరరాజు (59), ఆర్. బిక్షపతి (58)126 - జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన వై.ఆదిలక్ష్మి (54) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని అనుచరుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు వీర వీరరాజు, ఆర్. బిక్షప, వై.ఆదిలక్ష్మిలకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి 4.35 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకుఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నామని ఇంటి తలుపు తట్టిన ప్రతీ ఒక్కరిని నేనున్నానంటూ అభయాన్నిస్తూ ఆదుకునే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ విప్, మా నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యంకోసం ఎదురుచూసే వారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కెపి.వెంకటేష్ గౌడ్, ప్రభాకర్ గుప్తా, బస్వరాజు, రాచకొండ మురళి, రత్నం, శ్రీశైలం యాదవ్ విశ్వనాథ్ గుప్తా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

■ చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

**మేడ్చల్ - మే 31:(నవభూమి ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,23వ వార్డు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,23వ వార్డు ఆఫీసర్ కేతావత్ శ్రీనివాస్ నాయక్.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ మీరు ఏ పార్టీ వారైనా పరవాలేదు,మీరు అర్హులైతే చాలు సంక్షేమ పథకాలు మీ ఇంటికి ముంగటికి వస్తాయని తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం . సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి మొదటి విడతలో నిరుపేదలకు పార్టీలకు సంబంధం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణి చేయడం జరిగిందని రాని వారు ఎవ్వరు కూడా అధైర్య పడకండి,రెండో విడతలో అందరికి మళ్ళీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని బడుగు బలహీన వర్గాలకు అండగా వుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదోనికి సొంతింటి కలను నేర వేర్చడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ నైజంఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు హనుమంతుని గుడి లేని ఊరు లేదు.బిప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని మేడ్చల్



మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో 13 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణి చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

ఆనందం వ్యక్తం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కేతావత్ శ్రీనివాస్ నాయక్,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిరెడ్డి బాగిరెడ్డి,ఒగ్గు మనోజ్ కురుమ,గుండ వెంకటేష్ కురుమ,యాంజాల శ్రీనాథ్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ప్రజలకు తెలుసు

■ ప్రజలను మోసం చేసేందుకు మరో కొత్త నాటకం

■ బీఆర్ఎస్‌లో చిచ్చుపెట్టింది బీజేపీ నాయకత్వమే

■ టీపీసీసీ ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు కొత్త కొత్త స్కెచ్‌లు వేస్తున్నాయని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుతున్న నేపథ్యంలో ఈ రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా చేసేవన్నీ నాటకమేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఇవాళ గొడవ...రేపు కలయిక! ఇదే కదా ఊసరవెల్లి రాజకీయాల ముద్దుపేరుగా నిలిచిన బీఆర్ఎస్,బీజేపీల నైజం! అంటూ వ్యాఖ్యానించారు.

**కవిత మాటలే బీజేపీతో బీఆర్ఎస్ చుట్టబంధానికి ఋజువు...**

బీజేపీ, బీఆర్ఎస్‌లు మొదటి నుంచీ చేతులు కలిపే ప్రయత్నమే చేస్తున్నాయని మేము ఎన్నిసార్లైనా చెబుతున్నాం. ఇప్పుడు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలే దానికి పరోక్షంగా మద్దతుగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలన్నదే అసలు ఎజెండా. కేసీఆర్ అప్పుడే పార్టీలోకి కలిపేశారు కూడా అని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయికారి ఒప్పందం వల్లే బీజేపీకి 8 ఎంపీ సీట్లు వచ్చాయన్నారు. అధికారం కోసం బీఆర్ఎస్ బీజేపీతో ఏకమై ప్రజలను మోసం చేసిందన్నారు. 10 ఏళ్ల పాలనలో ప్రతి వర్గాన్ని మోసం చేసి, పరిపాలనను దారుణంగా నడిపారని ఆరోపించారు.

**తిట్లు, కలయికలు... ఇదే వాళ్ల ఆట**

ఎన్నికల సమయంలో ఒకరినొకరు తిట్టుకుంటారు. ఎన్నికల తర్వాత అదే చేతులు కలుపుతారు. ఇదే వాళ్ల గేమ్ ప్లాన్ అని స్పష్టం చేశారు. ఆ పార్టీ



(బీఆర్ఎస్) మునిగి పోయే నావ అన్నారు. కాంగ్రెస్‌ను నమ్మినవారు ఎప్పుడూ మునగలేదన్నారు. కేసీఆర్‌ను కూడా కాంగ్రెస్ పార్టీ తోనే ఎదిగాడని, ఆయన మొదట ఎవర్ని నమ్మి ఎదిగారో ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలకు మూలం బీజేపీ నాయకత్వమే అన్నారు. వారి ఆటపట్టింపుల వల్లే పార్టీలో చిచ్చు పడుతోందన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలను నాశనం చేయడానికే సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎవరైనా మీతో స్నేహం చేసినా తిమింగలంలా మింగేస్తారని, అదే బీజేపీ నైజం అని మండిపడ్డారు.

**బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి..** బండి సంజయ్ ఓసారి బీజేపీ నాయకులు అమ్ముడుపోయారని ఆరోపించారు. ఇప్పుడు ఆ ఆరోపణలపై కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ సమాధానం చెప్పగలరా? దేశం మీద ప్రేమ వుంది అంటే కేంద్రంలో ఉన్న వాళ్లు దేశభద్రత గురించి ప్రజలకు సమాధానం చెప్పాలి. సీజ్ ఫైర్ అమలు ఎందుకు జరిగింది? ప్రజలకు నిజాలు చెప్పండని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనను నడుపుతున్నారు. 17 నెలల్లో చెప్పినవీ, చెప్పనివీ అన్నీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు ధైర్యం, భరోసా కలిగిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీపై విమర్శించే నైతిక అర్హత బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు లేదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ దేశాన్ని ఆదుకునేందుకు, సైనికులకు అండగా నిలుస్తున్నారన్నారు. కానీ ప్రధాని మోదీ ట్రంప్ ముందు తలొగ్గి యుద్ధానికి వెనుకంజ వేసారని తెలిపారు. ఇప్పుడు రాహుల్‌ను విమర్శించే స్థానం వారిది కాదని, దేశ ప్రజలు దీనిపై ప్రశ్నిస్తున్నారన్నారు. దీనికి కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డా. సత్యం డిమాండ్ చేశారు

# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కుల పంపిణి

■ చేసిన, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - మే 31:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద బి.విజయ లక్ష్మి కి రూ.60,000/-, ఎర్రబెల్లి సుష్మ కు రూ.60,000/-ల సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు..

అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూసిఎంఆర్ఆఫ్ పేదలకు



కొండంత అండగా మారిందాన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పం అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా గారి ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా టీఎఫ్ఎంసీ 11వ జాతీయ నియో ఎఫ్ఎం సమ్మిట్



**హైదరాబాద్, మే 31(నవభూమి):** తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో 11వ జాతీయ నియో ఎఫ్.ఎం సమ్మిట్ మే 30న అడ్రస్ కన్వెన్షన్ సెంటర్‌లో విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ ఐటీ విభాగం డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా ఐఏఎస్, ఆదిలాబాద్ కలెక్టర్ దివ్య దేవరాజన్ ఐఏఎస్, ఎల్%ఒ%టీ మెట్రో రైలు చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మురళీ వరదరాజన్, కిమ్స్ సన్‌షైన్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ తదితరులు హాజరయ్యారు. “భవిష్యత్తు కోసం సస్టైనబుల్ ఫెసిలిటీస్: ఏఐ %ఒ% గ్రీన్ చొరవలు” అనే థీమ్‌తో సాగిన ఈ సమ్మిట్‌లో ఎఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, గ్రీన్ బిల్డింగ్స్, ఎనర్జీ ఎఫిషియెన్సీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. 800కు పైగా కంపెనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ రంగానికి సంబంధించిన తాజా సాఫ్ట్‌వేర్‌లు, ఉత్పత్తులు ప్రదర్శించారు. రౌండ్‌టేబుల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆకర్షణగా %-% ఫ్రంట్‌లైన్ వారియర్లుగా సేవలందించిన టీఎస్ఆర్టీసీ, జలమండలి, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అవార్డులు అందుకున్నారు. ఇంకా, ఎల్%ఒ%టీ మెట్రో రైలుకు “బెస్ట్ గ్రీనింగ్ ది ఫ్యూచర్” అవార్డు లభించగా, మొత్తం 42 విభాగాల్లో పురస్కారాలు అందజేశారు. ఐటీ పార్కులు, కమ్యూనిటీలలో సస్టైనబుల్ పద్ధతుల అమలు, ఉద్యోగుల భద్రత, హైబ్రిడ్ వర్క్ మోడల్స్, స్మార్ట్ బిల్డింగ్ సిస్టమ్స్ వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయి. ఈ సమ్మిట్‌కి టీఎఫ్ఎంసీ అధ్యక్షుడు సత్యనారాయణ మాథలా నాయకత్వం వహించారు. మౌలిక సదుపాయాలపై సలహా కమిటీ ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా ముఖ్యమైన అభివృద్ధిగా నిలిచింది

# బాలానగర్‌లో విషాదం...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి తరువాత తల్లి, శిశువు మృతి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు



**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌కు చెందిన అరుణ (22) తెల్లవారుజామున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. ప్రసవం తర్వాత ఆమె ఒక మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే బిడ్డ పుట్టిన కొద్దిసేపటికే అరుణకు కళ్ళు తిరిగి పడిపోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది తక్షణమే 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఐతే వెళ్లేలోపే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. బాబును నిలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా అతను కూడా ప్రాణాలు కోల్పోయాడు. తల్లీబిడ్డల మృతి పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్థానిక వైద్యులు సరైన టైంలో వైద్యం అందించలేదని, వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే మరణించినట్లు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వైద్య విధానాల్లో నిర్లక్ష్యం జరిగిందా అనే కోణంలోనూ విచారణ కొనసాగిస్తున్నారు

# రజతోత్సవ వేడుకలకు

# కూకట్‌పల్లి నుంచి భారీగా తరలి వెళ్లిన జర్నలిస్టులు

- తెలంగాణ ఉద్యమానికి అక్షర కవాతు అంకితమవుతుంది
- ఘనంగా నిర్వహించిన 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు





**కూకట్‌పల్లి, మే 31 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టిజెఎఫ్) స్థాపించి సరిగ్గా 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం హైదరాబాద్ జలవిహార్‌లో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పెద్దఎత్తున తరలివెళ్లింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ నేతృత్వంలో కూకట్‌పల్లి చిత్తరమ్మ దేవాలయం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో జలవిహార్‌కు చేరుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ మలిదశ ఉద్యమంలో అక్షరాలకు ఆయుధ రూపం ఇచ్చిన త్యాగస్వరూపులు జర్నలిస్టులని, వారి కోసం, ఉద్యమకోసం 25 ఏళ్ల కిందట ఏర్పడిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం, అల్లం నారాయణ గారి నేతృత్వంలో అభ్యుదయ ధృక్పథంతో పని చేసిందన్నారు. అక్షరాలను కవాతుగా మార్చి ఉద్యమాన్ని ముందుకు నడిపిన ఘనత టీజేఎఫ్‌కే దక్కుతుందిన్నారు.

**టీజేఎఫ్ పోరాట పునాది...**

తెలంగాణ సాధన కోసం టీజేఎఫ్ నిర్వహించిన తెలంగాణ అక్షర కలం కవాతు, అక్షర పోరాటం లాంటి ఉద్యమాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించేలా ఒత్తిడి తీసుకురావడం, వారికి రక్షణ కల్పించే చట్టం తీసుకురావడం కోసం టీజేఎఫ్ నాటి ఉద్యమాత్మక విధానంతోనే మళ్లీ పోరాటాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నుంచి పాల్గొన్నవారిలో ప్రముఖంగా సదా మహేష్, భాస్కర్ చారి, కైలాష్, తెల్ల హరికృష్ణ, మహేందర్ నాయక్, రహిమాన్, హరికుమార్, బలరాం, రాజు యాదవ్, షబ్బీర్, నరేష్ (సిటీ టైమ్స్), నాగమణి, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, నాగరాజు, ఆర్కే పటేల్, మనోహర్ తదితరులు ఉన్నారు

# ఆసుపత్రుల నిర్లక్ష్యంతో మనుషుల ప్రాణాలు పోతున్నాయి










(1 వ పేజీ తరువాయి(

**సాంకేతిక, నిబంధనల విభాగాల్లో స్పష్టత లేదు...**

అంకుర ఆసుపత్రికి న్యాక్ అగ్రిడిటేషన్ ఉందా? జిహెచ్ఎంసి బిల్డింగ్ పర్మిషన్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా? డీఎహెచ్ఓ నుంచి బెడ్ పర్మిట్స్, వైద్యుల అర్హతల ధృవీకరణ ఇవన్నీ ఇప్పటికీ ప్రజలకు స్పష్టంగా తెలియని అంశాలుగా ఉన్నాయి. ఆసుపత్రుల వెబ్‌సైట్లలో సిబ్బంది అర్హతల వివరాలు, అనుమతుల కాపీలు లేకపోవడం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు పెరుగుతున్నాయి. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ, జిహెచ్ఎంసి, ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్ సంబంధిత శాఖలు దృష్టి సారించాలి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, హెల్త్ రెగ్యులేటరీ అథారిటీ ఈ సంస్థలు తమ వైఫల్యాన్ని గ్రహించాల్సిన అవసరం ఉంది. ప్రతీ ఘటనకు ఒకసారి విచారణ పేరుతో రోజులు గడిపే పద్ధతికి చెక్ పెట్టాలి. ముందస్తు ఆడిట్లు, అనుమతుల పునర్‌సమీక్ష తప్పకుండా నిర్వహించాలి. పిల్లల కోసం కన్నీళ్లు కార్చే తల్లిదండ్రులు, ప్రాణం కోల్పోయిన భర్తలు, మోసపోయిన రోగులు వీరికి న్యాయం కావాలి. అర్థం కాని నోటీసులు కాదు. బాధ్యులపై చర్యలు కావాలి అంటున్నారు బాధితులు.

**అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి...**

అంకుర ఆసుపత్రి బడ్జెట్, సిబ్బంది నియామక విధానాల్లో పారదర్శకత ఉందా? నకిలీ డాక్టర్ల నియామకం యాజమాన్య నిర్లక్ష్యమా లేక వీరి ప్రమేయంతోనే జరిగిందా? ఈ నిర్లక్ష్యం పేదల ప్రాణాల మీదకు వస్తుంటే, అధికారులు చర్యలు ఎందుకు ఎందుకు తీసుకోవడం లేదు ?

ఇకైనా అధికారులు మేల్కొనాలి...! ప్రతి సంఘటన తర్వాత మీడియా కథనాలు రాస్తున్నాయి. కానీ పాలకులు చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అధికారుల్లో నమ్మకం పోతుంది. తప్పులు జరిగిన తర్వాత మీన వేషాలు వేయడంకంటే... ముందుగానే నిబంధనలను పాటించేలా ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన నిఘా అవసరం.సాంకేతిక, నిబంధనల విభాగాల్లో స్పష్టత లేదు

**అంకుర ఆసుపత్రికి న్యాక్ అగ్రిడిటేషన్ ఉందా?**

జిహెచ్ఎంసి బిల్డింగ్ పర్మిషన్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉన్నాయా? డీఎహెచ్ఓ నుంచి బెడ్ పర్మిట్స్, వైద్యుల అర్హతల ధృవీకరణ ఇవన్నీ ఇప్పటికీ ప్రజలకు స్పష్టంగా తెలియని అంశాలుగా ఉన్నాయి. ఆసుపత్రుల వెబ్‌సైట్లలో సిబ్బంది అర్హతల వివరాలు, అనుమతుల కాపీలు లేకపోవడం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు పెరుగుతున్నాయి. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ, జిహెచ్ఎంసి, ఫైర్ సర్వీస్ డిపార్ట్మెంట్ సంబంధిత శాఖలు దృష్టి సారించాలి. తెలంగాణ మెడికల్ కౌన్సిల్, హెల్త్ రెగ్యులేటరీ అథారిటీ ఈ సంస్థలు తమ వైఫల్యాన్ని గ్రహించాల్సిన అవసరం ఉంది. ప్రతీ ఘటనకు ఒకసారి విచారణ పేరుతో రోజులు గడిపే పద్ధతికి చెక్ పెట్టాలి. ముందస్తు ఆడిట్లు, అ న ు వ ు త ్ ు ల పునర్‌సమీక్ష తప్పకుండా నిర్వహించాలి.

పిల్లల కోసం కన్నీళ్లు కార్చే తల్లిదండ్రులు, ప్రాణం కోల్పోయిన భర్తలు, మోసపోయిన రోగులు వీరికి న్యాయం కావాలి. అర్థం కాని నోటీసులు కాదు.

**అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి...**

అంకుర ఆసుపత్రి బడ్జెట్, సిబ్బంది నియామక విధానాల్లో పారదర్శకత ఉందా? నకిలీ డాక్టర్ల నియామకం యాజమాన్య నిర్లక్ష్యమా లేక వీరి ప్రమేయంతోనే జరిగిందా? ఈ నిర్లక్ష్యం పేదల ప్రాణాల మీదకు వస్తుంటే, అధికారులు చర్యలు ఎందుకు ఎందుకు తీసుకోవడం లేదు ?

**ఇకైనా అధికారులు మేల్కొనాలి...!**

ప్రతి సంఘటన తర్వాత మీడియా కథనాలు రాస్తున్నాయి. కానీ పాలకులు చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో అధికారుల్లో నమ్మకం పోతుంది. తప్పులు జరిగిన తర్వాత మీన వేషాలు వేయడంకంటే... ముందుగానే నిబంధనలను పాటించేలా ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన నిఘా అవసరం.

# సురేష్ అకాల మరణం బాధాకరం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** పాత్రికేయ మిత్రుడు,ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యుడు మాదిరాజు సురేష్ అకాల మరణం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన అంత్యక్రియల కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌తో ఎమ్మెల్యే పంపించిన ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

# పెద్ద బాబును పరామర్శించిన మంత్రి పొంగులేటి





**కొత్తగూడెం మే 31 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ జిల్లా కాంగ్రెస్ నాయకులు పెదబాబు మాతృమూర్తి (ముల్పురి లక్ష్మీ మనోహరం) ఇటీవల మృతి చెందారు. ఆమె కుమారుడు పెద్ద బాబును రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, తూము చౌదరి, కోనేరు సత్యనారాయణ (చిన్ని), సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, డిసిసి జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి గౌస్ పాషా, ఇలాసాగరపు శేఖర్, నరసింహరావు, మాచర్ల శీను, దయ్యాల సమ్మయ్య, వజ్జా చందు, వర్ష నరసింహారావు, ఉబ్బల రాజు, అంతడపుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కరాటే శిక్షకుడు పిచ్చయ్య అభినందనీయుడు: పట్టణ సిఐ కిరణ్ కుమార్

**సత్తుపల్లి, నవభూమి, మే 31 :** వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తున్న పిచ్చయ్య అభినందనీయుడని పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెల్లబోయిన కిరణ్ కుమార్ అన్నారు. లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ను స్థాపించిన పిచ్చయ్య గత 20 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు కరాటేలో ఉచితంగా శిక్ష అందించారన్నారు. కరాటే నేషనల్ రేఫరీ పిచ్చయ్య దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారున్నారు. నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనేక రంగాలు వ్యాపార దృక్పథంతో పనిచేస్తున్నప్పటికీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో తెలంగాణకు గర్వకారణమైన విజయాలు

■ విజేతలకు నగదు బహుమతులు, స్ట్రాంగ్ మెన్, స్ట్రాంగ్ విమెన్ టైటిల్స్





**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో పవర్‌లిఫ్టింగ్ క్రీడాభివృద్ధికి మరో మెరుగైన ఘట్టం చోటుచేసుకుంది. తెలంగాణ అధ్యక్షురాలు ఇంటూరి రేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ డిస్ట్రిక్ట్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2025 ఘనంగా జరిగింది. స్నేహ జిమ్ ఈ ఈవెంట్‌కు వేదికగా నిలిచింది. ఈ పోటీలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు తమ సత్తా చాటారు. ముఖ్యంగా అఖిల్ రాజ్ (54 కిలోల వెయిట్ కేటగిరీ) బెంచ్ ప్రెస్: 47 కిలోలు, డెడ్ లిఫ్ట్: 107 కిలోలు మొదటి స్థానం, పునీత్ (52 కిలోల వెయిట్ కేటగిరీ) డెడ్ లిఫ్ట్: 90 కిలోలు రెండవ స్థానం, తపస్య డెడ్ లిఫ్ట్: 191.41 కిలోలు స్ట్రాంగ్ విమెన్ టైటిల్, బెస్ట్ లిఫ్ట్ అవార్డు, వనిషా (179 కిలోలు), దివ్య వాణి (144.2 కిలోలు), కుషాల్ రెడ్డి (175.39 కిలోలు) బెస్ట్ లిఫ్ట్ విజేతలు, షేక్ రెహానా (168 కిలోలు), అయాన్ (206 కిలోలు), శ్రీనాథ్ (241 కిలోలు), ప్రసాద్ (211 కిలోలు) ప్రశంసనీయ ప్రదర్శన చవన్ కుమార్ డెడ్ లిఫ్ట్: 247.33 కిలోలు స్ట్రాంగ్ మెన్ టైటిల్ సాధించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు రూ.5,200 నగదు బహుమతులు అందించారు. టీఆర్ఎస్ నాయకుడు సతీష్ రావు విజేతలను సన్మానించి, భోజన విందు ఏర్పాటు చేశారు. స్నేహ జిమ్ ఓనర్ రాజు, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమత రాజ్ బహుమతులు అందించారు. ప్రతి ఒక్కరి సహకారానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

■ ముఖ్య అతిథిగా క్యాంపెయిన్ కమిటీ,టిపిసిసి అడ్వైజరీ కమిటీ మెంబర్ చైర్మన్ మధు యాస్కి గౌడ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 31 మే-** కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణం శ్రీకారం శనివారం 11 గంటలకు ఆలయంలో నిర్వహించాము. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, చేపడుతున్న కార్యక్రమాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, దేవాలయానికి, సంబంధించిన కార్యక్రమాలు ఎంతో విజయవంతంగా పూర్తి చేస్తున్నాము. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దేవాలయానికి ఖర్చు చేయడానికి సహకరిస్తామని కొనియాడారు నూతన కమిటీ ని అభినందించారు ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా, మధుయాష్కి గౌడ్, మల్రెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్, సేవాదళ్ నాయకులు మిద్దెల జితేందర్, ఏసీబీ కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, శివశరణ్, గోపాల్ ముదిరాజ్ చంపపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు హాజరైనారు అని తెలియజేశారు, నూతనంగా ఎన్నికైన చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేవాలయం, ఎంతో పవిత్రమైనది ఇక్కడ భక్తులు మొక్కిన కోర్కెలను తీర్చే అభయ ఆంజనేయ స్వామిగా ప్రసిద్ధి చెందినాడు ఇక్కడికి విచ్చేసిన భక్తులకు సౌకర్యాలను, కలిగించే విధంగా, ప్రభుత్వం ద్వారా, నిధులు, రాబట్టడానికి కృషి చేస్తాము. ఆలయానికి సంబంధించిన ప్రతి విషయంలో, ముందంజలో ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో, ఓరుగంటి నరేష్ గుప్తా డైరెక్టర్, కాలువ సుజాత కంచర్ల కవితా సుధాకర్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# నో టొబాకో డే సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్

■ ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, మే 31, (నవభూమి ప్రతినిధి) :** నో టొబాకో డే సందర్భంగా ఏఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ... పొగతాగటం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో అవసరం అని పేర్కొన్నారు. స్క్రీనింగ్ టెస్ట్‌లను గైనకాలజిస్ట్ డా. శ్రావణి కుమారి, రేడియాలజిస్ట్ డా. ప్రభాకర్, రేడియేషన్ అంకాలజిస్ట్ డా. సాయి మనోజ్, సాయి బాబా కలిసి నిర్వహించారు. మహిళలలో క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక లక్షణాలను గుర్తించేందుకు వీరు పరీక్షలు చేశారు..ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అసోసియేషన్ కమిటీ సభ్యులు నర్సింహా నాయుడు, పీ.ఎస్. రాజు, నర్సింహా రెడ్డి, ఏకాంబరం తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

## లోటస్‌లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్

# విద్యార్థులకు ఎస్ఎస్సీ ప్రతిభా అవార్డులు

### ■ హర్షాతిరేకంతో జరుపుకున్న ఘనత

**హైదరాబాద్, మే 30 (నవభూమి ప్రతినిధి) :** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌కి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు, పుట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ వేదికగా జరిగిన ఎస్ఎస్సీ ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవంలో ఘనత వహించారు. ఈ కార్యక్రమం శ్రుజన ఆర్ట్స్ క్రియేషన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో, ఎస్ఎస్సీ ప్రతిభా అవార్డులు, సంగీత నృత్య సమ్మేళనం ఎక్సలెన్స్ అవార్డ్స్ ప్రదానోత్సవంగా జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులు గా డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఆయన అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా డా. ఎస్. వేణుగోపాల్ చారి (మాజీ కేంద్ర మంత్రి), డా. మధుసూదన్ (రిటైర్డ్ న్యాయమూర్తి), తులసి సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, గురువులకు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ కుటుంబం ఆనందంలో భాగమైంది. ఈ ఘనతమయమైన సందర్భం విద్యార్థుల భవిష్యత్తుకు మరింత మార్గదర్శిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు లోటస్ తల్లిదండ్రులు, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొని విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు
































## హైదరాబాదులో 2025 అంతర్జాతీయ

# యోగా దినోత్సవ వేడుకల



**హైదరాబాద్, మే 30 (నవభూమి ప్రతినిధి) :** హైదరాబాదులో 2025 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆహ్వానం జూన్ 20వ తారీకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సెంట్రల్ గవర్నమెంట్ కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ యోగ కోఆర్డినేషన్ కమిటీ మరియు యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్యాత్మిక సంస్థలు విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరుతూ ఇచ్చిన సూచనల మేరకు తెలంగాణ యోగ కోఆర్డినేషన్ కమిటీ బిజెపి భవన్ అమీర్పేట్ నందు భవిష్యత్తు కార్యాచరణ అంశం మీద తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ రవి కిషోర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయడానికి రకరకాల విధానాల గురించి చర్చించి కొంతమందికి బాధ్యతలు అప్ప చెప్పాలని నిర్ణయం తీసుకొని పలువురి అభిప్రాయాలను సేకరించడం జరిగినది. 100 ఆధ్యాత్మిక సంస్థలను ఏకం చేసి ఏర్పాటు చేయబడినటువంటి తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ గతంలో భారీ ఎత్తున నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం



చేయడం జరిగినది. దానిని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు ఇచ్చిన బాధ్యతను కూడా సక్రమంగా నిర్వహించాలనేటువంటి దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని పలువురు వారి అభిప్రాయాలను తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యోగాకు ఒక ప్రత్యేకతను తీసుకురావాలని అన్ని రంగాలలో యోగ యొక్క ఉనికిని చాటాలని ప్రతి ఒక్క యోగ మాస్టర్ లో చైతన్యాన్ని నింపాలనటువంటి భావనతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ సత్యరెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్రీజ్ భూషణ్ పురోహిత్, లవ్ యోగ ఫౌండేషన్ నాగేశ్వరరావు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఇస్మాయిల్ గురూజీ తెలంగాణ యోగ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రవికుమార్, తెలంగాణ యోగ కోఆర్డినేషన్ కమిటీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి వినోద్, వైస్ ప్రెసిడెంట్ రమేష్ గురూజీ, అనంతలక్ష్మి అంజనాదేవి శ్రీదేవి ప్రమీల, శ్రీలత, మమత, సునీత, కుసుమ, నవీన్, అల్లాడి పరమేష్ , స్టేట్ చీఫ్ అడ్వైజర్ విశ్వ, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జనరల్ సెక్రటరీ శంకర్, గౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ శివ, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ సైదులు, రామకృష్ణ, పోరంగి రవి, పాల్గొన్నారు

# పులిగుండాల ఒడిలో సేదతీరాల..!

**పెనుబల్లి, నవభూమి, మే 31:** ఆ ప్రాంతమంతా పచ్చదనం పరుచుకుంది... చుట్టూ పెద్ద పెద్ద వృక్షాలు... 126 జాతుల పక్షుల కిలాకీలా రాగాలు.... స్వేచ్ఛగా తీరుగాడుతున్న వన్య ప్రాణులు....అబ్బురపరిచే దృశ్యాలు....మనస్సుకు హత్తుకుపోయే ప్రదేశాలు.... ఈ కనిగిరి గుట్టలవద్ద గల పులిగుండాల సొంతం... దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 30 వేల హెక్టర్లలో పచ్చదనం పరుచుకున్న అడవులు ఈ కనకగిరి గుట్టలు. కాకతీయ రాజులు యుద్ధ సమయాలలో ఈ ప్రాంతంలోనే విడిది చేసినట్లుగా చరిత్ర చెబుతుంది. రెండు కొండల నడుమ ఓ గుండం (ఓ పెద్ద గుంట )ఉంటుంది. పూర్వం రోజుల్లో ఈ గుండం లో ఓ పెద్దపులి పడి చని పోయింది. అప్పటి నుండి ఈ ప్రాంతానికి పులిగుండాలుగా పేరు వచింది. ఈ ప్రాంతాన్నితెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దుకుంటుంది. కార్తీక మాసం రోజుల్లో వానభోజన కార్యక్రమం పేరుతో వేలాది మంది ఇక్కడకు వస్తుంటారు. వేసవిలో చాలామంది చల్లదనం కోసం వచ్చి సేదతీరుతుంటారు. ఈ ప్రాంత ప్రత్యేకతను గుర్తించిన అటవీ శాఖ ప్రకృతి ప్రేమికులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తుంది. ఇక్కడకు వచ్చే సందర్శకులకు విడిది చేసేందుకు అదునాత్తనంగ అడవిలో కాటేజీలను నిర్మిస్తుంది. భోజనం సౌకర్యం కూడా కల్పిస్తుంది. యువత రాత్రి సమయాలలో కాంపెయినింగ్ చేసుకుని ఎంజాయ్ చేసేందుకు ప్రత్యేక టెంటులను ఏర్పాటు చేశారు. ఇక్కడ రెండు రోజులపాటు సేదతీరేందుకు అన్నీ సౌకర్యలను అటవీ పర్యాటక శాఖ వారు సిద్ధం చేస్తున్నారు హైదరాబాద్, విజయవాడ వంటి సుదీర ప్రాంతాలనుండి వచ్చే ప్రకృతి ప్రేమికులు ముందుగా పులిగుండాలా వచ్చి ఇక్కడి అటవీ అందాలను ఆస్వాదించి ఇక్కడి కాటేజ్‌లలో ఉండవచ్చు. తెలంగాణ అటవీ శాఖ వారు ఏర్పాటు చేసే ప్రత్యేక వాహనల లో అడవి అందాలు, జలపాతాలు, ఆకాశానంటే కొండలు గుట్టలు వెంట ప్రయాణించి చంద్రుగొండ మండలంలోని పల్లేరుబావి గుట్టలకు చేరుకోవచ్చు. ఇక్కడ ఎంతో మహిమలు గల వీరభద్ర స్వామి ఆలయం ఉంటుంది. ఈ ఆలయం సమీపంలో ఓ బావి వుంది. ఈ బావిలో నీరు ఎప్పుడు అలానే ఉంటాయి ఎంత ఎండా కాలం అయినా ఇంకిపోవు. ఈ నీటికి ఎంతోప్రత్యేకత వుంది. ఈ నీళ్లతో స్నానం చేస్తే రుగ్మతలు దూరం అవుతాయని నమ్మకం. సమీపంలోని రైతులు శివరాత్రి పార్వదినాన్న ఈ బావిలో నీరు తీసుకెళ్లి తమ పంటపోలాల్లో, ఇండ్లల్లో చల్లుకుంటారు. ఇలా చేస్తే పంటలకు రోగాలు రావని, తమ ఇండ్ల లో కీడు తొలిగిపోతుందని నమ్మకం. ఇక్కడ నుండి ప్రకృతి సోయగాలను ఆస్వాదించిన అనంతరం భద్రాచలం రాములవార్ని దర్శించుకునే విద్ధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. పులిగుండాలనుండి జూలూరు పాడు, చంద్రుగొండ వరకు టూరిజం ఆధ్వర్యంలో రోడ్ పనులను చేస్తున్నారు. పక్షి జాతులను, జింకలు, నెమళ్ళు, అడవికోళ్లు, అడవి పందులు, తోడేళ్లు, వంటి జంతువులను చూడొచ్చు.